చందానగర్ డీసీగా మోహన్‌రెడ్డి

చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్‌గా మోహన్‌రెడ్డి నియమితులయ్యారు. శనివారం ఇక్కడి సర్కిల్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. కూకట్‌పల్లి జోన్‌లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విభాగంలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన బదిలీపై చందానగర్ సర్కిల్‌కు డీసీగా వచ్చారు. కాగా, ఇప్పటి వరకు ఇక్కడ డీసీగా పని చేసిన వంశీకృష్ణ సెలవులపై వెళ్లడంతో.. శేరిలింగంపల్లి డీసీకి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతన డీసీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతూ సర్కిల్‌లో ప్రజల సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులను వేగవంతమయ్యేలా కృషి చేస్తానన్నారు. కాగా, నూతన డీసీని పలు విభాగాల అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

– మియాపూర్, ఆగస్టు 24

రోడ్డు ప్రమాదంలో గాయపడిన గృహిణి మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 24: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ గృహిణి.. వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీలోని భువన విజయం గ్రౌండ్ సమీపంలో ఉప్పాల ఉషారాణి(55), నాగమల్లేశ్వర్‌రావు దంపతులు నివసిస్తున్నారు. ఈ నెల 18న ఉదయం నాగమల్లేశ్వర్ రావు, ఉషారాణిలు హైదర్‌నగర్ సమీపంలోని కల్వరీ టెంపుల్ వైపుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. మియాపూర్ మెట్రోస్టేషన్ సమీపంలో అతివేగంతో వచ్చిన కారు..ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఉషారాణికి తీవ్రగాయాలు కాగా.. వెంటనే సమీపంలోని వైద్యశాలకు తీసుకెళ్లారు. వారం రోజులుగా చికిత్స పొందుతున్న ఉషారాణి మృతి చెందినట్లు తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మూసాపేట సర్కిల్ ఏఎంహెచ్‌వో డాక్టర్ కార్తిక్ అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగంను ఆమె కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకరంగా కలిశారు. డివిజన్‌లో పారిశుధ్య నిర్వహణ, స్వచ్ఛ ఆటోల పెంపు వంటి అంశాలను కార్పొరేటర్ ఏఎంహెచ్‌వోతో చర్చించారు. *– అల్లాపూర్, ఆగస్టు 24*

ట్రాన్స్‌జెండర్‌లకు పోలీసుల కౌన్సెలింగ్

దుండిగల్,ఆగస్టు 24: ట్రాన్స్ జెండర్లకు బాచుపల్లి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ట్రాన్స్‌జెండర్లకు హితబోధ చేశారు. ట్రాఫిక్ జంక్షన్లవద్ద ట్రాన్స్‌జెండర్లు గుమిగూడి వాహనదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేయొద్దని, ప్రయాణికులను ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. అదే సమయంలో శుభకార్యాలు, గృహ ప్రవేశాలు జరిగే చోటుకు వెళ్లి పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేయడం, ఇవ్వని పక్షంలో అసభ్యకరంగా ప్రవర్తించడం నేరమన్నారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే డ్రాన్స్‌జెండర్లపై ఇక నుంచి తాము కఠినంగా వ్యవరిస్తామన్నారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 24 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శనివారం కూరగాయల ధరలు (కే జీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 19, వంకాయ 23, బెండకాయ 23, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 55, కాకరకాయ 26, బీరకాయ 23, క్యాబేజి 16, ఫ్రెంచ్ బీన్స్ 60, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 18, దొండ 24, చిక్కుడు 45, గోరుచిక్కుడు 23, బీట్ రూట్ 28, క్యాప్సికం 47, ఆలుగడ్డ 38, కీరా 23, దోసకాయ 15, సొరకాయ 11, పొట్లకాయ 20, కందగడ్డ 40, ఉల్లిపొరక 35 , ఉల్లిగడ్డ 49, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 55, గుమ్మడికాయ 45, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, మునగకాయ(1) 6 నుంచి 8, పచ్చి బఠాని 95, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 200, వెల్లుల్లి 360, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

కాలనీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం సమర్పిస్తున్న గోకుల్ ప్లాట్ వాసులు

మియాపూర్, ఆగస్టు 24: కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి వసతుల పరంగా ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. పచ్చదనాన్ని ఆహ్లాదాన్ని మరింతగా పెంపొందించి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ కాలనీలో సందయ్యపార్కు అభివృద్ధి చేయాలని కాలనీ, శేరిలింగంపల్లి డివిజన్ సెంట్రల్ పార్క్ ఫేజ్-1 కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డు, డ్రైనేజీలను పూర్తి చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో శనివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా విన్నపాలపై త్వరలో కాలనీలో పర్యటిస్తానని, పార్కు అభివృద్ధి చర్యలు చేపడుతామన్నారు. వాకింగ్ ట్రాక్, పచ్చదనంతో పార్కును సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. సెంట్రల్ పార్క్‌లో అసంపూర్తి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయిస్తానని, పక్కా అంతర్గత రహదారులతో పాటు మురుగు నీటి సమస్య నివారణకు పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తామని ఎమ్మెల్యే గాంధీ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడలతో ఐకమత్యం : ఎస్ఐ



వర్సిటీ క్రీడాపోటీల బహుమతి ప్రదానోత్సవంలో ఎస్సై లింగయ్య, ఫిజికల్ డైరెక్టర్ దిలీప్, అశోక్, విద్యార్థి సంఘం నాయకులు, క్రీడాకారులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 24: క్రీడలతో ఐకమత్యం పెరుగుతుందని, మానసిక శారీరక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని కేపీహెచ్‌బీ కాలనీ సెక్టార్ ఎస్సై లింగయ్య అన్నారు. శనివారం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో వర్సిటీ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఎస్సై లింగయ్య, వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎన్.దీలీప్, అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొన్నప్పుడు క్రీడా నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని, పోటీల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమిని సవాల్‌గా తీసుకుని మరింతగా నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. ఆనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నేతలు రాహుల్‌నాయక్, చంద్రశేఖర్, రంజిత్‌యాదవ్, సిద్ధార్థ, బ్రహ్మం కుమార్‌రెడ్డి, అశ్రిత్, అనిష్‌గౌడ్, రోహిత్, కృష్ణ, శివ తదితరులు ఉన్నారు.

శ్రీకృష్ణాష్టమి సందర్భంగా మూసాపేటలోని పంచశీల పాఠశాలలో శనివారం చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుడు వేషాధారణతో, ఆటపాటలతో సందడి చేశారు. పాఠశాల కరస్పాండెంట్ డి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 24*

మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని శనివారం మాదాపూర్‌లోని స్వాతి హైస్కూల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా చిత్రపటానికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించిన హెచ్‌సీయూ ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి. *–మాదాపూర్, ఆగస్టు 24*

కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్‌ను శనివారం కేపీహెచ్‌బీ కాలనీలోని లిటిల్ టోట్స్ ఇంటర్ నేషనల్ స్కూల్ విద్యార్థులు సందర్శించారు. సీఐ వెంకటేశ్వర్ రావు, ఎస్సైలను కలిసి పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించి వారు అందిస్తున్న సేవలు తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కరుణా, వైస్ ప్రిన్సిపాల్ ప్రియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ*

ఏపీలోనూ ఎలీఫ్‌ను ఏర్పాటు చేస్తాం : ఏపీ మంత్రి శ్రీనివాస్

ఎలీఫ్‌లోని మహిళా పారిశ్రామిక వేత్తలతో మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

దుండిగల్, ఆగస్టు 24: గడిచిన 32 ఏండ్లుగా ఇక్కడ ఎలీఫ్‌ను ఏర్పాటు చేసి, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి,ప్రగతినగర్ సమీపంలోని ఎలీఫ్(భారతీయ మహిళా సాధికార సంస్థ)ను ఆయన సందర్శించారు. ఇక్కడ మహిళా పారిశ్రామిక వేత్తలు వివిధ పారిశ్రామిక ఉత్పత్తుల్లో రాణిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి పరిశ్రమలను ఏపీలోనూ ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతోనే తాము ఎలీఫ్‌ను సందర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యువరాజు, ఎలీఫ్ అధ్యక్షురాలు రమాదేవి, పలువురు మహిళా పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

అధికారుల సమీక్షలో మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి

సమీక్షలో పాల్గొన్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్ రామకృష్ణారావు తదితరులు

దుండిగల్,ఆగస్టు 24 : వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని కార్పొరేషన్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రగతినగర్‌లోని నిజాంపేట్ మున్సిపల్(ఎన్ఎంసీ) కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి అధ్యక్షతన వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనులపై ఆరా తీశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లోని 33 డివిజన్ల పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలం దృష్ట్యా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, ఎన్ఎన్‌డీపీ నాలా వ్యవస్థ, ట్రాఫిక్ సమస్య, రోడ్ ప్యాచ్‌వర్క్ పనులు, దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలు, విద్యుత్ సమస్యలు, పురాతన నిర్మాణ సముదాయాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడంతోపాటు డెంగీ, మలేరియా వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, మాన్సూన్ టీం, ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సమావేశంలో కమిషనర్ రామకృష్ణారావు, మేనేజర్ పవన్‌కుమార్, కార్పొరేటర్ విజయలక్ష్మి, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

సీఎం సహాయనిధి నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్‌లోని కార్యాలయం వద్ద మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదేశాల మేరకు నిర్వహించిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 21లక్షల 27వేల విలువజేసే సీఎం సహాయనిధి చెక్కులను 54 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. *– దుండిగల్, ఆగస్టు 24*

సీతారామచంద్ర ఆలయంలో పూజలు

హారతి తీసుకుంటున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, ఆగస్టు 24 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్)శనివారం నిజాంపేట్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కృపాకటాక్షంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అభిలషించారు. అనంతరం కేఎస్ఆర్ నివాసంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. తమ తమ బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలు వివరించడంతోపాటు పరిష్కరించాలని కోరగా కొలన్ శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.

నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

అలరించిన కూచిపూడి, భరతనాట్య నృత్యాలు

కొండాపూర్, ఆగస్టు 24:వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు నృత్యకారులు కూచిపూడి, భరతనాట్య నృత్య రీతులతో అలరించారు. బెంగళూరు నుంచి విచ్చేసిన సంగీత ఇయర్ పుష్పాంజలి, శాంతాకారం, త్యాగరాజ కృతి, అన్నమాచార్య కీర్తన అంశాలను భరతనాట్య నృత్యరూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం సత్యం డాన్స్ అకాడమీ, కూచిపూడి నాట్య గురువులు మేళ్లచెరువు కామేశ్వరి తన శిష్య బృందంతో కలిసి పూజ, మధురాష్టకం, కృష్ణం వందే జగద్గురుమ్, కస్తూరి తిలకం, దేహి దేహి, కొలువైతివా, శివాష్టకం, తారంగం, అన్నమయ్య సంకీర్తన అంశాలను కళ్యాణి, అక్షిత, కీర్తన, సర్వాణి, శ్రీయ, అనన్యలతో కలిసి కూచిపూడి నృత్యరూపకంలో నర్తించిన తీరు ఆద్యంతం అలరించాయి.

నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 24: బాలాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, హైటెక్‌సిటీ యశోద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, స్థానిక ప్రజలు ఈ అవకాశాలన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. బాలాజీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ వైద్యశిబిరంలో గుండె, ఎముకలు, కంటి సమస్యలు, సాధారణ వ్యాధులు, బీపీ, జీఆర్‌బీఎస్, ఈసీజీ, బీఎండీ, డెంటల్ చెక్ ఆఫ్, 2డీ ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నారు. వైద్యశిబిరం ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు హాజరుకానున్నట్లు తెలిపారు.

PUBLIC NOTICE

The General Public is hereby inform that Late Dr. Syed Abdul Rasheed filed a suit for Declaration and Recovery of Possession in respect of House No. 1-60/30/215/135 on Plot NO. 215, adm. 55 Sq.yds. out of total adm. 110 Sq.yds., situated at Anjaiah Nagar, Gachibowli (V), Serilingampally (M), under GHMC R.R. District, T.S. bearing OS No. 897/2022 pending before the Hon'ble I Addl. Junior Civil Judge cum IX Addl. Judicial Magistrate of First Class, R.R. District at Kukatpally against Smt. Saba Fatima, D/o.Late Ghalib Chaus (Divorced Wife of Late Dr. Syed Abdul Rasheed) who died on 07-07-2023 and a Legal heir applications is pending in the said case.

My clients reliably learnt that Smt. Saba Fatima is trying to sell the property by suppressing the pendency of the suit. If anybody he, she or they enter into any transaction they may do so at their own cost and consequences.

Sd/- (MOHAMMED SHUJAUDDIN),
Advocate
Off: # 16-7-311/2, Opp. Sahifa Masjid, Azampura, Hyderabad, T.S-500 024,
Cell: 9000007006.

అట్టహాసంగా నృత్య కైంకర్యం

నృత్య ప్రదర్శనలతో అలరిస్తున్న కళాకారులు

మాదాపూర్, ఆగస్టు 24: కళాకారులు నృత్య ప్రదర్శనలతో భక్తులను ఆద్యంతం ఆకట్టుకున్నారు. మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో శనివారం పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో అన్నమాచార్య భావనా వాహిని విద్యార్థులతో నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా భారతి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు జి.సాయి హర్షిత, సీహెచ్.గోహిత శ్రీదేవి, శోడశి, నిర్విఘ్న, బహుళిక, వెంకట శ్రావ్య, సంయుక్త, నిఖిత జైష్ణవి, భువన, లేఖశ్రీ బృందంతో మహ గణపతిం, దశావతార శబ్దం, నారాయణీయం, మరకతమణి, మూషికవాహన, పతులార చూడరే శ్రావణ బహులాష్టమి, చక్కని తల్లికి, రామాయణ శబ్దం, పరమ పురుషుడు, కొలువైతివా రంగశాయి వంటి సంకీర్తనలకు నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. అనంతరం పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు కళాకారులకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. శ్రీవేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ వితరణ గావించారు.

క్యాంపస్‌ను శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

హెచ్‌సీయూలో క్లీనింగ్ డ్రైవ్

కొండాపూర్, ఆగస్టు 24 : స్వచ్ఛత సాధనలో భాగంగా శనివారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సీయూ)లో ది నేషనల్ సర్వీస్ స్కీమ్(ఎన్ఎస్ఎస్) క్లీనింగ్ డ్రైవ్‌ను ప్రారంభించింది. వర్సిటీలోని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ ఆవరణలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రధాని మోదీ పిలుపు మేరకు స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా క్యాంపస్‌లోని చెత్తచెదారాన్ని శుభ్రం చేశారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అంటూ, ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.క్రిష్ణయ్య అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భీమ్‌సింగ్, వలంటీర్లు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

జగద్గిరిగుట్ట, ఆగస్టు 24 : అత్తింటి వేధింపులతో ఓ వివాహిత ఆత్మహత్యాయత్నం చేసింది. సీఐ క్రాంతికుమార్ వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట సమీపం రిక్షాపుల్లర్స్ కాలనీకి చెందిన ఓ యువతి(26) అదే ప్రాంతానికి చెందిన ఎల్లయ్య కుమారుడు రాజశేఖర్ ప్రేమించుకొని గతనెల 10వ తేదీన వివాహం చేసుకున్నారు. అయితే ఈ విషయంలో అల్వాల్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడైన రాజశేఖర్ జైలుకు వెళ్లి బెయిల్‌పై తిరిగివచ్చాడు. దీంతో మనీషా అత్తవారింటికి వెళ్లింది. కట్నం తీసురావాలని ఆమెను భర్త కుటుంబసభ్యులు వేధిస్తుండటంతో ఈనెల 11వ తేదీన యాసిడ్ తాగింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆ యువతి కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేటు దవాఖానలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నది. యువతి తండ్రి క్రిష్ణ ఫిర్యాదు చేయగా.. శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు.

PUBLIC NOTICE
LOST OF Document

My client Sri K. Murali Krishna S/o Late Sri K. Krishnam Raju, R/o Plot, No. 280, 1st Floor, Sri Satya Niwas, Sardar Patel Nagar, JNTU Metro Station, Kukatpally, Hyderabad-500085 is the title holder/s and Regd. Owner's to the property/Plot No. 57, admeasuring 305 square yards, or 255.02 Square meters in Ward No.12, H.No. 12.02.416/57 Situated at Ushodaya Colony, Gudimalkapur, Mehadipatnam, Hyderabad-500078. had lost a bag containing 1. Original document i.e., Regd. Sale Deed doc.No. 926 of 1983 Dt. 23.02.1983, Registered at R.O. Hyderabad and 2. Original MCH Approved Plan while travelling from Rythu Bazar to Sardar Patel Nagar on dt. **18.08.2024,** My client made a thoroght search to locate the lost documents and My client could not trace the same. Hence, kindly if any person/s trace out the same, they are hereby requested to handover/surrender the said Sale Deed to my client or to me at the under given address. It is further cautioned to all General Public that if any person/s deals in any manner pertaining to the above referred plot other than with my clients, the said action/s/transaction/s of all nature/s stands void and nonest under the law. Hence this Public Notice

Sd/- **N. Vasudeva Rao,** Advocate
H.No. 1-2-56/43, Advocates Colony, Street No.5, Domalguda, Hyderabad.
Cell: 9848128702

ప్రహరీ నిర్మించాలని వినతి

ప్రహరీ కూలిపోయిన ప్రాంతాన్ని స్థానికులతో కలిసి పరిశీలిస్తున్న చక్రధర్

దుండిగల్, ఆగస్టు 24: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, సర్వే నంబర్ 100, ప్రశాంత్‌హిల్స్ కాలనీ పార్కు ప్రహరీ ఓ వైపు అనుమానాస్పద స్థితిలో కూలింది. శుక్రవారం సాయంత్రం వరకు బాగానే ఉన్న గోడ శనివారం ఉదయానికే కూలిపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సుమారు 2.5ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ పార్కు స్థలాన్ని ఎవరైనా ఆక్రమించేందుకు చేసిన కుట్రలో భాగంగానే ప్రహరీని కూల్చివేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరో వైపు ప్రహరీ కూలిన ప్రాంతాన్ని స్థానిక బీజేపీ నేతలు సందర్శించారు. మున్సిపల్ ఏఈని అక్కడికి రప్పించి పరిస్థితిని వివరించారు. కూలిన చోట మళ్లీ ప్రహరి నిర్మించాలని ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, కాలనీవాసులు ఉమామహేశ్, నాగు, ప్రసాద్, అనిల్, నాయుడు, నిరంజన్, శివరాం తదితరులు పాల్గొన్నారు.